# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

బుధవారం 8 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 8, 2023

NAGARKURNOOL

పేజీలు : 12
PAGES


**ఉమ్మడి జిల్లాలో 19 నామినేషన్లు**

- ఐదో రోజు వివిధ చోట్ల దాఖలు

8

- 24న అచ్చంపేట, మక్తల్‌కు మంత్రి కేటీఆర్ రాక
- బీఆర్ఎస్ శ్రేణుల్లో హోరెత్తిన సమరోత్సాహం

సీఎం కేసీఆర్ పర్యటన బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ నింపింది. సోమవారం మూడు జిల్లాలు, నాలుగు నియోజకవర్గాల్లో పర్యటించిన అధినేతకు నీరాజనం పలికారు. దేవరకద్ర, గద్వాల, మక్తల్, నారాయణపేట సభలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. జనం భారీగా తరలిరావడంతో ఆశీర్వాద సభలు జన సునామీని తలపించాయి. ప్రతి ఒక్కరూ గుండెల నిండా గులాబీ జెండాను ఎత్తారు. కళాకారుల ఆటపాటకు జనం జేజేలు పలికారు. ప్రగతి ప్రదాత పర్యటనతో గులాబీ పార్టీశ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొనగా.. ప్రసంగంతో జనంలో స్ఫూర్తినింపారు. మరోసారి ప్రజల ఆశీర్వాదం కోసం జననేత రానున్నారు. 19న నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అలంపూర్‌తోపాటు 22న పాలమూరులో పర్యటించనున్నారు. అలాగే 24న అచ్చంపేట, మక్తల్‌లో మంత్రి కేటీఆర్ రోడ్‌షో నిర్వహించనున్నారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో సమరోత్సాహం నెలకొన్నది.

- మహబూబ్‌నగర్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



ఉప్పునుంతల : ఎన్నికల ప్రచారంలో భాగంగా పెనిమిళ్లలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు



దేవరకద్ర ప్రజా ఆశీర్వాద సభలో మహిళల ఉత్సాహం

## కాంగ్రెస్‌కు ఓటమి భయం

- ప్యాకేజీలతో ప్రలోభాలకు తెరలేపారు
- అచ్చంపేటలో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

వివరాలు 8లో..

# ఆశీర్వాద మస్తు

వివరాలు IV లో..

- నాలుగు నియోజకవర్గాల్లో సభలు గ్రాండ్ సక్సెస్
- దేవరకద్ర, గద్వాల, మక్తల్, పేట సభలకు జనహోరు

- స్ఫూర్తి నింపిన సీఎం కేసీఆర్ ప్రసంగం
- జనం గుండెల నిండా గులాబీ జెండానే..
- కళాకారుల ఆటపాటకు జనం జేజేలు
- రెట్టించిన ఉత్సాహంతో కారు దూకుడు
- ప్రగతి ప్రదాత పర్యటనతో మరింత జోష్
- 19వ తేదీన మరో నాలుగు నియోజకవర్గాల్లో, 22న మహబూబ్‌నగర్‌లో అధినేత టూర్

ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలో రాత్రి కరెంట్‌కు కర్షకులెందరో బలయ్యారు. నాటి పాలకులు ఇచ్చే రెండు, మూడు గంటల కరెంట్ కోసం రైతులకు నిరీక్షణ తప్పేది కాదు. రాత్రి వచ్చే పవర్ కోసం పొలాల వద్ద జాగరణ చేస్తూ నిశీధి రాత్రిలో ప్రమాదవశాత్తు కరెంట్ తీగలు తగిలి ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఇంటి పెద్ద దిక్కు ప్రాణాలు గాలిలో కలిసిపోతే పట్టించుకునే దిక్కు లేక వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. నేటికీ ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఇంకా తేరుకోలేదు. హస్తం హయాంలో రైతు మృత్యుఘోష ఇలా సాగింది. అందుకే వారి పాలన అంటే టక్కున గుర్తొచ్చేది కరెంట్ కష్టాలు.. నాడు బోర్లు వేద్దామంటే విద్యుత్ సరఫరా ఉండేది కాదు.. పొలాలకు నీరందక పలు సందర్భాల్లో పంటలు ఎండిపోయిన సంఘటనలు కోకొల్లలు.. నీరు పారిద్దామంటే కరెంట్ ఎప్పుడొస్తుందో తెలియని దుస్థితి. ఎప్పుడోగాని కరెంట్ వస్తే అందరూ ఒకేసారి మోటర్లు వేయడంతో లోడ్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయే పరిస్థితి. కానీ తెలంగాణ వచ్చాక వారి కష్టాలు తీరాయి. మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ కష్టాలు తప్పవని పలువురు హెచ్చరిస్తున్నారు.

- వనపర్తి (నమస్తే తెలంగాణ)/ గద్వాల, నవంబర్ 7



IV

## కాంగ్రెస్‌లో కాళరాత్రులు

- నిశీధి నీడన కరెంట్ తీగలకు వందలాదిగా బలి
- ఇచ్చే మూడు గంటల కోసం పొద్దస్తమానం నిరీక్షణ
- రాత్రి విద్యుత్‌తో ప్రాణాలు పోగొట్టుకున్న రైతులు
- పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడిందెందరో..
- నేటికీ తేరుకోకుండా అల్లాడుతున్న బాధితులు

- కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ కష్టాలు తప్పవని హెచ్చరిస్తున్న రైతులు

- తెలంగాణ వచ్చాక నిరంతర కరెంట్‌తో తీరిన కష్టాలు

వివరాలు 8లో..

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం
- కాంగ్రెస్ వస్తే అంతా ఆగమే..
- తాడూరు ప్రచారంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



తాడూరు ప్రచారంలో భాగంగా పిల్లర్ ఫిల్లింగ్ బాక్సులు ఫిట్ చేస్తున్న ఎమ్మెల్యే మర్రి